క్లుప్తంగా

గర్భిణులకు పౌష్టిహాకారం పంపిణీ



పుత్తూరు రూరల్: పౌష్టికాహారం అందజేస్తున్న మంత్రి ఆర్కే రోజా సేవలను ఎప్పటికీ మరచిపోమని పలువురు గర్భిణులు చెప్పారు.
స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో బుధవారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, వారి సహాయకులకు ×రోజా చారిటబుల్ ట్రస్ట్‌ తరఫున పౌష్టికాహారం పంపిణీ చేశారు. పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పుత్తూరు, నగరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెండున్నరేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం విదితమే. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శంకర్ నరేన్, డాక్టర్లు అశోక్‌కుమార్, ప్రకాష్, ప్రసాద్, హాస్పిటల్ డెవలప్‌మెంట్ మెంబర్ నారాయణస్వామి, హెడ్ నర్స్ దిల్షాద్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



పుత్తూరులో రక్తదానం చేస్తున్న దాతలు

పుత్తూరు రూరల్: రక్తదానం ప్రాణదానంతో సమానమని రిటైర్డ్ డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ, వివిధ గ్రూపులకు సంబంధించిన రక్తం ఎప్పుడు ఎవరికి అవసరం అవుతుందో చెప్పలేమన్నారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా రక్తాన్ని నిల్వ చేసి ఉంచితే ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారిని కాపాడేందుకు వీలవుతుందన్నారు. రక్తదానంపై అపోహలు వీడాలని కోరారు. కేకేసీ హోమియో కళాశాల విద్యార్థులు 50 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ రవిరాజు, రామచంద్రనాయుడు, గోపికృష్ణ, గుణశేఖర్‌రెడ్డి, రఫి, కుప్పయ్యశెట్టి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక పంపిణీ



విద్యాకానుక పంపిణీ చేస్తున్న అధికారులు

నింద్ర: మండలంలోని చవరంబాకం జెడ్పీ హైస్కూలులో విద్యార్థులకు బుధవారం జగనన్న విద్యాకానుక కిట్లను ఆర్బీకే చైర్మన్ వీరయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న సుబ్రమణ్యంశెట్టి కుటుంబ సభ్యులు

కార్వేటినగరం: మాజీ సర్పంచ్ ఆకుల సుబ్రమణ్యంశెట్టి జ్ఞాపకార్థం కార్వేటిగరం రాస్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆయన కుటుంబ సభ్యులు సర్పంచ్ ఆకుల మంగమ్మ, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేశారు. ఆకుల గోపి మాట్లాడుతూ సుబ్రమణ్యం శెట్టి సర్పంచ్‌గా పంచాయతీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ధనరాజ్, రాజారాం, మునిమందడి, లక్ష్మీపతిరెడ్డి, రాస్ కో-ఆర్డినేటర్ ప్రకాష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంటలో డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద కోరారు.
బుధవారం ఆమె మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీలో ప్రవేశ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత గలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కళాశాలలో బీఏ కంప్యూటర్స్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ(బీజెడ్‌సీ, ఎంపీసీ) గ్రూపులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిగ్రీలో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల జిరాక్సు కాపీలను సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు 98851 25771, 77029 17803 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

గడప గడపలో ఆనందం

– డిప్యూటీ సీఎం నారాయణస్వామి



గంగమాంబపురంలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

పాలసముద్రం : కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలకు సంక్షేమ పథకాలు అందుతుండడంతో గడప గడపలో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని, ఆ ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం తిరుమలరాజుపురం సచివాలయం పరిధిలోని అభిరాజుకండ్రిగ, గంగమాంబపురం, మిట్టకండ్రిగ, బలిజూరు, తిరుమలరాజుపురం బీసీ కాలనీ, ఆదిఆంధ్రవాడ, దళితవాడ, గంగమ్మాంబపురం అదిఆంధ్రవాడలో సర్పంచ్ జీవిత, ఎంపీటీసీ సభ్యురాలు కుప్పమ్మ, ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి, అధికారులు, పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిరుమలరాజుపురం బీసీ కాలనీకి సీసీ రోడ్డు, పైప్‌లైన్, గంగమ్మాంబపురంలో ఇళ్ల పట్టాలు, శ్మశాన రోడ్డు వసతి కల్పించాలని స్థానికులు డిప్యూటీ సీఎంను కోరారు. వెంటనే రెవెన్యూ అధికారులను పంపించి గంగమ్మాంబపురం శ్మశాన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్డు సచివాలయ, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో పథకాల కోసం జన్మభూమి కమిటీల చుట్టు తిరగాల్సి వచ్చేదని, అయినా పథకాలు రాలేదని అన్నారు. జగనన్న కాలనీల పేరుతో కొత్త గ్రామాలే వెలుస్తున్నాయని, రాష్ట్రంలో ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలను గమనించిన తమిళనాడు, కర్ణాటక రాష్ట్ర ప్రజలకు కొందరు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, పార్టీ మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్, వాసురాజు, షణ్ముగరెడ్డి, భాస్కర్, చంద్రకుమార్, పుత్తూరు కేశవరెడ్డి, సుందరాజు, ఇందిరమ్మ, చంద్రశేఖర్‌రాజు, తిరుమల, చిన్నపయ్య, రవిరెడ్డి, తహసీల్దార్ బా బు, ఎంపీడీఓ ప్రేమ్ రాజ్‌కుమార్, సర్పంచ్ నాగ మ్మ, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఐకేపీ ఏపీఎం ఫరీద్ మస్తాన్, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏఈ వరదరాజు, ఎస్ఐ సురేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హిమంత్‌కుమార్, పీఆర్ ఏఈ మునిరాజ్, హౌసింగ్ ఏఈ దాము తదితరులు పాల్గొన్నారు. కాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రజలను పలుకరించగా వారు సంక్షేమ పథకాలతో లబ్ధి పొంది సంతోషంగా ఉన్నామని చెప్పారు. ఆ ఆనందం వారి మాటల్లోనే..

సీఎం జగన్ చల్లగా ఉండాలి



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చల్లగా ఉండాలి. మా ఇంటి పెద్ద కొడుకులాగే ఆయన అధికారంలోని వచ్చాక మా ఇంటికి మూడేళ్లలో వైఎస్సార్ పింఛన్, రైతు భరోసా, వైఎస్సార్ పంట బీమా, ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేశారు. ఇంటి వద్దనే పింఛన్ అందిస్తున్నారు. మూడేళ్లలో మేము రూ.2.75 లక్షల వరకు లబ్ధి పొందాం.

- సుశీల, తిరుమలరాజుకుప్పం బీసీకాలనీ

మంచి మనసున్న నేత జగన్



పేద, బలహీన వర్గాలకు ఇచ్చే గుణం ఉన్న నాయకుడు, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డి. డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీకి ఉన్నతి, స్త్రీనిధి, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా, వైఎస్సార్ పంట బీమా తదితర పథకాలు ఇస్తున్నారు. ఎప్పటికీ జగనన్నకి రుణపడి ఉంటాం.

- నిత్య, తిరుమలరాజుపురం

జగనన్నకు రుణపడి ఉంటాం



దేశంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, అమ్మఒడి, వసతి దీవెన, మన బడి నాడు-నేడు పథకం, జగనన్న గోరుముద్ద తదితర పథకాలు అమలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, బూట్లు, టై, బెల్టులు, ఉచిత పాఠ్యపుస్తకాలతోపాటు నోటు పుస్తకాలు ఇస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన వెంట ఉంటాం.

- శ్యామల, గంగమ్మాంబపురం

వైభవంగా మణియాత్తమ్మన్ ఆలయ కుంభాభిషేకం



మణియాత్తమ్మన్ ఆలయంలో చేస్తున్న కుంభాభిషేక పూజలు

నగరి : మండలంలోని కృష్ణారామపురంలో నూతనంగా నిర్మించిన మణియాత్తమ్మన్ ఆలయంలో అష్టబంధన మహా కుంభాభిషేక వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి ఆలయంలో విఘ్నేశ్వర పూజ, తత్వార్చన, వేదికార్చన, పంచశుద్ధ హోమం, గణపతి హోమం, మూలమంత్ర హోమం, మహాసంకల్పం పూజలను నిర్వహించి మహా పూర్ణాహుతి చేశారు. అనంతరం గోపూజ, యాత్రాదాన పూజలు నిర్వహించి విమాన కుంభాభిషేకం, మూలవిరాట్ కుంభాభిషేకం చేశారు. కుంభాభిషేక జలం కోసం గ్రామస్తులు ఎగబడ్డారు. మహా దీపారాధన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కుంభాభిషేక వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేతలు

కుంభాభిషేక వేడుకలకు వైఎస్సార్ సీపీ నేత వై.రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనకు ఆలయ మర్యాదలు చేసి సత్కరించారు. అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుమల రెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, సర్పంచ్ రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు సరస్వతి రాజగోపాల్‌రాజు, ఏలుమలై రెడ్డి, పరంధామరెడ్డి, రంగనాథం తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు చెక్ పెట్టారు

సాక్షి ఎఫెక్ట్..

పుత్తూరు రూరల్: పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమణలను స్థానిక రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. బుధవారమే సాక్షి దినపత్రికలో 'సర్కారు భూముల్లో రియల్ ప్లాటు' శీర్షికన ప్రచురించిన కథనంపై రెవెన్యూ అధికారులు స్పందించారు. ఆ భూముల వద్దకు వెళ్లి రికార్డులను పరిశీలించారు. నేసనూరు లెక్కదాఖలా సర్వే నంబర్ 232/4లోని 0.41 సెంట్ల స్థలం ప్రభుత్వ భూమిగా తేల్చారు.ఆ భూముల్లో బాలాజీ అనే వ్యక్తి ఆక్రమణలకు పాల్పడినట్లు గుర్తించారు. తహసీల్దార్‌కు నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్ చిరంజీవి, వీఆర్‌ఓలు మునిరత్నం, కిషోర్ పాల్గొన్నారు.



ఆక్రమణ భూముల వద్ద రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వైభవంగా గంగజాతర



దామరపాకం టివి కండ్రిగలో నిర్వహిస్తున్న జాతర వేడుకలు



వెదురుకుప్పం : పొంగళ్లు తీసుకువస్తున్న మహిళలతో ప్రతాప్ స్వామి

నగరి: మండలంలోని దామరపాకం టివి కండ్రిగ గ్రామంలో బుధవారం గంగమ్మ జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి గంగమ్మను ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులు ఊరిమధ్యలో వేసిన వేపాకు గుడిసెకు చేర్చారు. బుధవారం భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. సాయంత్రం కుంభాలు సమర్పించి అమ్మవారిని పొలిమేర దాటించారు. ఈ వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకుడు వై.రాంప్రసాద్ రెడ్డి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, వైస్ ఎంపీపీ ఢిల్లీ, రవికుమార్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మకు పొంగళ్లు

వెదురుకుప్పం: మండలంలో మాంబేడు పంచాయతీ కసవనూరు దళితవాడలోని బంగారమ్మ ఆలయంలో అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్లు పెట్టారు. ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామి విశేష పూజలు చేశారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

తిరుమలకుప్పం దళితవాడలో..

పుత్తూరు రూరల్: మండలంలోని తిరుమలకుప్పం దళితవాడలో బుధవారం రాత్రి గంగమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి హాజరై పూజలు చేసి మొక్కారు. గ్రామ సర్పంచ్ వెంకటేష్, వైస్ ఎంపీపీ మునస్వామిరెడ్డి, ఎంఎల్‌ఓ దిలీప్‌మొదలి, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నామలై, ఏసు, సుబ్రమణ్యం, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా పరమేశ్వరస్వామి



పుత్తూరు రూరల్: పుత్తూరు తహసీల్దార్‌గా జె.పరమేశ్వరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాయుడుపేట నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రోశయ్య తిరుపతి కలెక్టరేట్ డీఎస్‌ఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

వడమాలపేట ఎంపీడీఓగా భానుమూర్తి



పుత్తూరు రూరల్: వడమాలపేట ఎంపీడీఓగా భానుమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సదుం మండల పరిషత్ కార్యాలయలంలో ఏఓగా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడి ఇన్‌చార్జి ఎంపీడీఓ అరుణ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లోకేశ్వర్‌రెడ్డి, విస్తరణాధికారి శేఖర్ ఎంపీడీఓకు అభినందనలు తెలిపారు.

ఎంపీడీఓగా అరుణ



నింద్ర: ఎంపీడీఓగా అరుణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా వేణు వ్యవహరించారు. వడమాలపేట ఇన్‌చార్జి ఎంపీడీఓగా పని చేస్తున్న అరుణ ఉద్యోగోన్నతిపై ఇక్కడికి బదిలీ అయ్యారు.

నేడు ప్రదోషకాల పూజలు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రదోషకాల పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏకకాలంలో నందీశ్వరునికి, శివునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థుల ఉజ్వల భవితకు బాట



జేవీకే కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లాప్రధాన కార్యదర్శి బాలాజీ

కార్వేటినగరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బంగారుబాట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గాయత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. మనబడి నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ హంగులతో ఆధునీకరిస్తున్నారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించడానికి చిన్ననాటి నుంచే సీబీఎస్ఈ సిలబస్ అమలు చేస్తున్నారని చెప్పారు, జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన తదితర పథకాలను పక్కాగా అమలు చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయకుమార్, సర్పంచ్ ధనంజయవర్మ, పీసీ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, వైస్ చైర్‌పర్సన్ మమత, ఉపాధ్యాయులు వేణుగోపాల్, మునిశేఖర్, నాగభూషణమ్మ పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నగరి : ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ బుధవారం కోరారు. డిగ్రీ ప్రవేశానికి ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగరి పరిధిలోని ఉచితంగా ఆన్‌లైన్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.
దరఖాస్తు చేసుకున్న విద్యార్థులలో ప్రత్యేక ప్రతిభావంతులు ఎన్‌సిసి విద్యార్థులు, క్రీడాకారుల కోటాకు సంబంధించి ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు తిరుపతి ఎస్వీ విశ్వవిద్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూలై 3న సీట్లు కేటాయించి 4 నుంచి తరగతుల ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగరిలో బీఏ పొలిటికల్ సైన్స్ మేజర్, బీకాం జనరల్ మేజర్, కంప్యూటర్ అప్లికేషన్స్, బీబీఏ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ మేజర్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మేజర్, కెమిస్ట్రీ మేజర్, బాటనీ మేజర్, మ్యాథమెటిక్స్ మేజర్, జువాలజీ, స్టాటిస్టిక్స్ మైనర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రాష్ట్రంలోనే న్యాక్ ఏ+ గుర్తింపు పొందిన రెండవ ప్రభుత్వ కళాశాలగా తమ డిగ్రీ కళాశాల నిలిచిందని, దీనిని ఈ ప్రాంతం పరిధిలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

టెన్త్ ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు



ప్రథమ స్థానం పొందిన విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం ఇస్తున్న ఉపాధ్యాయులు

నగరి : మండలంలోని తడుకుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు కె.సుబ్రమణ్యం బుధవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని వి.కావ్యకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థి చంద్రుకు రూ. 5వేలను జీవశాస్త్ర ఉపాధ్యాయులు కె.సుబ్రమణ్యం అందజేశారు. ప్రతిభ చాటే విద్యార్థులకు ప్రతి ఏటా నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని ప్రధానోపాధ్యాయులు వి.విజయభాస్కర్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్‌పర్సన్ సింధు, సర్పంచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్ట్‌కు రూ.50 వేలు విరాళం



దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి గో సంరక్షణ ట్రస్ట్‌కు న్యూఢిల్లీకి చెందిన మాధవ కుమార్ రూ.50 వేలును ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డికి అందించారు. దాత కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి దర్శనార్థం విచ్చేసి స్వామివారి గో సంరక్షణ ట్రస్ట్‌కు విరాళం అందించారు. వారికి ఆలయ చైర్మన్ స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.

కొండమిట్ట గంగమ్మకు ముక్కంటి సారె



శ్రీకాళహస్తి: పట్టణంలో 22వ వార్డు కొండమిట్టలోని గంగమ్మ ఆలయానికి శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు బుధవారం ముక్కంటి సారె సమర్పించారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఆయన మాట్లాడుతూ, గంగమ్మ జాతరలకు ముక్కంటి ఆలయం తరఫున సారె సమర్పించడం ఆనవాయితీ అన్నారు. గంగమ్మ ఆలయాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బాలగౌడ్, యోగ యాదవ్, సురేష్, గోపి, రాణి, చెంగమ్మ, అనసూయ, నాగమణి, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

విజయపురం (నగరి): మండలంలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఏఈఆర్‌ఓ, తహసీల్దార్ వెంకట్రాయులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 జనవరి 1నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కోసం ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్లు నమోదు చేసిన దరఖాస్తును, ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ పరిశీలించి అర్హత కలిగిన వారికి ఓటరు హక్కు కల్పిస్తారన్నారు. అలాగే బీఎల్‌ఓలు గ్రామాలకు వెళ్లి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు.

బదిలీలకు నేడు కౌన్సెలింగ్

చిత్తూరు అర్బన్ : జిల్లాలోని వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం 8.30 గంటల నుంచి ప్రారంభించనున్నట్లు నగర కమిషనర్ అరుణ తెలిపారు.
బదిలీల కోసం వివిధ కేటగిరీల కింద ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న అడ్మిన్, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్, వెల్ఫేర్, శానిటేషన్ ఎన్విరాన్‌మెంట్, ప్లానింగ్ కార్యదర్శులు 116 మంది కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు. బదిలీల కోసం నగర పాలక సంస్థ ఆవరణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. బదిలీల ప్రక్రియ పర్యవేక్షకులుగా ఆర్డీటీపీవో బి.సుదర్శన్, అనంతపురం ఆర్డీ ఎంఏ కార్యాలయం అధికారులు అనీఫ్, ఇలియాజ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

డిప్యూటీ సీఎం చొరవతో పాఠశాల పునఃప్రారంభం



బాలకృష్ణాపురంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న డీఈఓ

పాలసముద్రం : బాలకృష్ణాపురం ఆదిఆంధ్రవాడలో మూత పడిన ప్రాథమిక పాఠశాల డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతో పునఃప్రారంభించనున్నారు. రెండు రోజుల క్రితం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి బాలకృష్ణాపురం గ్రామస్తులు తమ చిన్నారులు పాఠశాలకు వెళ్లాలంటే మూడు కిలోమీటర్లు దూరం వెళ్లాల్సి వస్తోందని విన్నవించారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి డీఈఓ విజయేంద్రరావుకు ఫోన్‌లో సమస్యను తెలిపారు.
ఈ నేపథ్యంలో డీఈఓ విజయేంద్రరావు బాలకృష్ణాపురంలో మూతపడిన పాఠశాలను క్షేత్రస్థాయిల్లో పరిశీలించి గ్రామంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. త్వరలో పాఠశాల పునఃప్రారంభిస్తామని డీఈఓ తెలిపారు. దీంతో ఆ గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేంద్రప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బైక్ నుంచి పడి విద్యార్థులకు గాయాలు





గాయపడిన లోకేష్, అరుణ్

పిచ్చాటూరు: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన నాగలాపురం మండలం క్రిష్ణాపురం మలుపు వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం.. విజయపురం మండలం పన్నూరుకు చెందిన అరుణ్(17), పిచ్చాటూరు మండలం గొల్లకండ్రిగకు చెందిన లోకేష్((17) పిచ్చాటూరులో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. వీరిద్దరు బుధవారం కళాశాలకు వచ్చిన తరువాత నాగలాపురంలో మిత్రులను కలిసేందుకు వెళ్లారు. అక్కడ పనులు ముగించుకుని తిరిగి కళాశాలకు వెళ్తుండగా మార్గ మధ్యంలో క్రిష్ణాపురం వద్ద ద్విచక్రవాహనాన్ని అదుపు చేయలేక కిందపడ్డారు. ఈ ప్రమాదంలో లోకేష్ తలకు, అరుణ్ వీపునకు గాయాలయ్యాయి. వారికి నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.